# మా నాయకుడు కేసీఆర్ హీరో.. రేవంత్ జీరో



ప్రాజెక్ట్ రామడుగులో బాజిరెడ్డికి వల గొడుగుతో స్వాగతం పలుకుతున్న గంగపుత్రులు



కేశారంలో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

- **కేసీఆర్ పథకాల లబ్ధి పొందని ఇల్లు లేదు**
- **ప్రచారంలో బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్**

ధర్పల్లి, నవంబర్ 23 : రాష్ట్ర ముఖ్యమంత్రిగా తొమ్మిదిన్నరేండ్లలో దేశంలోనే రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలిపిన తమ నాయకుడు కేసీఆర్ హీరో అని, ఓటుకు నోటు కేసుకు సంబంధించి రేవంత్‌రెడ్డి జీరో అని.. ఓడిపోతే ఏ పార్టీలో ఉంటాడో రేవంత్‌రెడ్డి చెప్పాలని బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. మండలంలోని ప్రాజెక్టు రామడుగు, కేశారం, మైలారం, దుబ్బాక, డీబీ తండా, రేకులపల్లి, దేవీతండా తదితర గ్రామాల్లో మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్‌తో కలిసి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో బోనాలు, మంగళహారతులు, డప్పువాయిద్యాలతోపాటు గంగపుత్రులు వల గొడుగులతో ఘనస్వాగతం పలికారు. ప్రాజెక్టు రామడుగు గ్రామంలో బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. రామడుగు గ్రామాన్ని మండలం చేశానని, ఇచ్చిన మాటను నెరవేర్చుకున్నానని తెలిపారు. కొందరు నాయకులు స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం రామడుగు మండలం కాలేదని విమర్శించడం.. వారి తెలివి తక్కువతనానికి నిదర్శనమన్నారు. నిజాలేంటో ప్రజలే గమనించాలని కోరారు. నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధితో పాటు అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలన్న తపనతో ఉన్నానని, మళ్లీ ఆశీర్వదిస్తే చేసి చూపుతానని అన్నారు.

**రేవంత్... ఆర్టీసీ బస్సును ఆపి అడుగు**

ధర్పల్లిలో బుధవారం ఎన్నికల ప్రచారానికి వచ్చిన రేవంత్‌రెడ్డి.. ఏం మాట్లాడాలో తెలియక అసత్య ప్రచారాలు చేశాడని బాజిరెడ్డి దుయ్యబట్టారు. ఆర్టీసీని ఆగం చేసిందెవరో, అభివృద్ధిలోకి తీసుకవచ్చిందెవరో ఆర్టీసీ కార్మికులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఆర్టీసీ చైర్మన్‌గా రూపాయి జీతం తీసుకోకుండా ఆర్టీసీ అభివృద్ధికి పాటుపడ్డానన్నారు. ఆర్టీసీ కమిషనర్‌తో కలిసి సుమారు రూ. 6 కోట్లు ఉన్న ఆర్టీసీ ఆదాయాన్ని రూ. 20 కోట్లకు పెంచిన ఘనత తనదేనన్నారు. ఆర్టీసీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 8, 9 డీఏలను సైతం క్లియర్ చేశానని గుర్తుచేశారు. రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకం పొందని ఇల్లు లేదని అన్నారు. మరింత అభివృద్ధి జరగాలంటే మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ మాట్లాడుతూ.. అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పనిచేసే బాజిరెడ్డి గోవర్ధన్‌ను విమర్శించే హక్కు రేవంత్‌రెడ్డికి లేదని అన్నారు. దుబ్బాకలో బాజిరెడ్డి సమక్షంలో 30 మంది బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం పార్టీ కార్యాలయం ప్రారంభించారు. కార్యక్రమంలో ధర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్, ఎంపీపీ నల్ల సారికా హన్మంత్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు, మండల కన్వీనర్ పీసు రాజ్‌పాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కె.నవీన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, మాజీ అధ్యక్షుడు నల్ల హన్మంత్‌రెడ్డి, రామడుగు బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ మురళీగౌడ్, సొసైటీ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, దుబ్బాక గ్రామశాఖ అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ పెండ గంగాధర్ పాల్గొన్నారు.

## బాజిరెడ్డికి మద్దతుగా విస్తృత ప్రచారం



మనోహరాబాద్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



సిరికొండ మండలం తాళ్ల రామడుగులో...

డిచ్‌పల్లి/ జక్రాన్‌పల్లి/ సిరికొండ/ ఇందల్వాయి, నవంబర్ 23 : బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గురువారం ప్రచారం చేశారు. రూరల్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ.. ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు.

డిచ్‌పల్లి మండలం మెంట్రాజ్‌పల్లిలో బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పుప్పాల గీత ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. జక్రాన్‌పల్లి మండలంలోని మనోహరాబాద్, సికింద్రాపూర్‌లో ఎంపీపీ కుంచాల విమలరాజు, జడ్పీటీసీ తనూజా శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ రొడ్డ గంగాధర్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. సిరికొండ మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారు. ఇందల్వాయి మండలంలోని మల్లాపూర్, ఎల్లారెడ్డిపల్లి, రాంసాగర్ తండా, గన్నారం, రంజిత్‌నాయక్ తండాలో ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, ఎంపీపీ రమేశ్ నాయక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకే ఓటు వేసి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భూసాని అంజయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగాదాస్, ప్రధాన కార్యదర్శి పులి శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు లోలం సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు బీరేశ్, ఎస్సీసెల్ కన్వీనర్ పాశంకుమార్, సీనియర్ నాయకులు ఆరెట్టి రఘు, పులి సాగర్, తేలు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ వెంటే బంజారాలు

- **గిరిజనులను కించపరిస్తే ఖబడ్దార్ రేవంత్‌రెడ్డి**
- **మాజీ ఎంపీ సీతారాంనాయక్**



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ సీతారాంనాయక్

డిచ్‌పల్లి, నవంబర్ 23 : రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మూడో విజయం తథ్యమని మహబూబాబాద్ మాజీ ఎంపీ, బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారకర్త సీతారాం నాయక్ అన్నారు. మండలంలోని నడ్పల్లి తండాలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరిజనులను కించపర్చే విధంగా మాట్లాడడం, వ్యవహరించడం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ నేతలకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. రాష్ట్రంలో 7 శాతం ఉన్న గిరిజనులకు 5 సీట్లు కేటాయించారని, 3 శాతం ఉన్న వారికి 7 సీట్లు ఎలా ఇస్తారని కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. ప్రధాని మోదీ సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించలేదని, స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత సేవాలాల్ జయంతి వేడుకలను సీఎం కేసీఆర్ అధికారికంగా నిర్వహిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతే గిరిజనులకు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించామన్నారు. 60 ఏండ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ లంబాడా జాతికి ఒరగబెట్టిందేమీ లేదన్నారు. మూడోసారి సీఎం కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం గిరిజనబంధు పథకానికి శ్రీకారం చుడతారని తెలిపారు. 2009లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మ్యానిఫెస్టోలో పెట్టిన ఏ ఒక్క పథకం అమలు కాలేదన్నారు. ఓటర్లు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే పాత రోజులు వస్తాయని గుర్తుచేశారు. కారుగుర్తుకే ఓటు వేసి బీఆర్ఎస్ నాయకులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో ఆలిండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తారాచంద్‌నాయక్, నడ్పల్లి తండా సర్పంచ్ ప్రమీలా రాజేశ్, మాజీ కార్పొరేటర్ చాంగూబాయి, బీఆర్ఎస్ ఎస్సీసెల్ అధ్యక్షుడు విఠల్‌రాథోడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు దాసరి లక్ష్మీనర్సయ్య, యూత్ అధ్యక్షుడు ఆమేర్, బంజారా సంఘం నాయకులు రాజేశ్, బలరాం, హరినాయక్, నల్లవెల్లి సాయిలు పాల్గొన్నారు.

## బాజిరెడ్డి సమక్షంలో చేరికలు



కొత్తపేట కాంగ్రెస్ నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్

నిజామాబాద్ రూరల్/ జక్రాన్‌పల్లి, నవంబర్ 23 : రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో కొత్తపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులతో పాటు 40 మంది కార్యకర్తలు గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. నగరంలోని తన నివాసంలో వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పూదరి సిద్ధ ప్రసాద్‌గౌడ్, సీనియర్ నాయకులు బాగుల సుదర్శన్, వార్డు మెంబర్ వీరేందర్‌రెడ్డి, నాయకులు రాజుగౌడ్, విజయ్‌చందర్, కటికె మోహన్, బాగుల గోవింద్‌తోపాటు 40 కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో నుడా చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మీసాల మధుకర్‌రావు, సర్పంచ్ లావణ్యా ప్రవీణ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్ పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి ఎంసీ తండాకు చెందిన 40 మంది గిరిజనులు బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతు తెలిపారు. జక్రాన్‌పల్లి మండలంలోని చింతలూర్ నుంచి ఎంసీ తండా వరకు బీటీ రోడ్డు వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కొలిప్యాక్ సొసైటీ చైర్మన్ చింతలూర్ నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరగా.. బాజిరెడ్డి గోవర్ధన్ వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లింబానాయక్, తండా నాయకులు ప్రకాశ్‌నాయక్, శ్రీనివాస్, రమేశ్‌నాయక్, దారిసింగ్, రంగా బాల్యా, సర్దార్ శ్రీను పాల్గొన్నారు.



బాజిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన చింతలూర్ గిరిజనులు

## బీఆర్ఎస్‌కే అంబేద్కర్ సంఘం మద్దతు

ఇందల్వాయి, నవంబర్ 23 : అంబేద్కర్ సంఘం మండల సభ్యులు బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు మండల అధ్యక్షుడు కిష్టయ్య తెలిపారు. మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. దళితుల సంక్షేమం కోసం కృషిచేస్తున్న బీఆర్ఎస్‌కు అండగా ఉంటామన్నారు. బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు కోసం కృషిచేస్తామన్నారు. సమావేశంలో ఎస్సీసెల్ కన్వీనర్ పాశంకుమార్, కాశీరాం, గంగాధర్ పాల్గొన్నారు.

## టీయూ హాస్టల్ తనిఖీ

డిచ్‌పల్లి, నవంబర్ 23 : టీయూలోని ఓల్డ్ బాయ్స్ హాస్టల్‌ను రిజిస్ట్రార్ యాదగిరి గురువారం తనిఖీ చేశారు. హాస్టల్ పరిసరాలతో పాటు హ్యాండ్‌వాష్ రూమ్, విద్యార్థులు భోజనం చేసే హాల్‌ను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. రిజిస్ట్రార్ యాదగిరి, చీఫ్ వార్డెన్ మహేంద్ర ఐలేని, డైరెక్టర్ (పీఆర్‌వో) ఎ.పున్నయ్య హాస్టల్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో హాస్టల్ కేర్‌టేకర్ దిగంబర చవాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయి జయంతి వేడుకలు

ధర్పల్లి, నవంబర్ 23 : మండలకేంద్రంలోని సత్యసాయి సేవాసదన్‌లో సత్యసాయి 98వ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ధ్వజారోహణ, అష్టోత్తర శతనామావళి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బాల వికాస్ పిల్లలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని ప్రధానవీధుల గుండా స్వామివారి పల్లకీసేవ చేపట్టారు. అనంతరం సేవాసదన్‌లో ప్రముఖులు ఆధ్యాత్మిక ప్రవచనాలు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి మండల కన్వీనర్ మల్గరి శ్రీనివాస్, ప్రతినిధులు చిలుక శంకర్, మచ్చ బుచ్చన్న, గంగాధర్, శ్రీపాద్, నరేశ్, సాయికుమార్, జిల్లా మహిళా యూత్ కో-ఆర్డినేటర్ వినీత, శోభ, కృష్ణవేణి, లక్ష్మి, నవనీత, మమత, జ్యోతి పాల్గొన్నారు.

## టేకేదార్ల సంఘం మండల అధ్యక్షుడిగా సురేందర్



ధర్పల్లి, నవంబర్ 23 : తెలంగాణ బీడీ టేకేదార్ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా చింత సురేందర్‌ను జిల్లా ప్రతినిధులు గురువారం నియమించారు. మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన పీకేటీపీ బీడీ కంపెనీ టేకేదారు చింత సురేందర్‌ను మండల సంఘం అధ్యక్షుడిగా నియమించారు. అందరి సహకారంతో టేకేదార్ల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని సురేందర్ అన్నారు.